

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం..ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర

వివరాలు 2వ పేజీలో

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం,20 డిసెంబర్ 2022 పేజీలు : 08

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

వివరాలు 2వ పేజీలో

ఎంఎంబి మెడిషైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి పువ్వాడ

## మీ రుణం మర్చిపోము

### మంత్రి పువ్వాడకు టీయూడబ్ల్యూజే అభినందనలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నూతన సంవత్సరపు బహుమానంగా ఖమ్మం జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల అంశంలో శుభవార్త చెపుతానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రకటించడం పట్ల టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా శాఖ సోమవారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించింది. టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి, టెంజూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేముల రామకృష్ణ, శెట్టి రజనీకాంత్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు పలు కీలక అంశాలను పేర్కొన్నారు. ప్రధానంగా ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే ఉమ్మడి ఖమ్మం జిల్లా 3వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జర్నలిస్టుల పట్ల చూపిన అభిమానం ఎన్నటికీ మరువలేదని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న జర్నలిస్టుల ఇండ్ల సమస్య పరిష్కారానికి తాను రోల్ మోడల్‌గా ఉంటాననీ, మొదటిగా తన నియోజకవర్గంలోనే నూతన సంవత్సరం ప్రారంభంలో జర్నలిస్టులకు అందజేసి, మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలను సమన్వయం చేసి అర్హత ఉన్న ప్రతీ జర్నలిస్టుకూ ఇంటి స్థలం అందేలా కృషి చేస్తాననీ, జర్నలిస్టుల రుణం తీర్చుకుంటానని ప్రకటించడం యావత్ జర్నలిస్టు సమాజానికి కొత్త బలాన్ని ఇస్తుందన్నారు. మంత్రి పువ్వాడ తీసుకున్న నిర్ణయాన్ని తమ యూనియన్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందన్నారు. ఇది జర్నలిస్టులకు శుభదినమని అన్నారు. మంత్రి అజయ్‌కుమార్ వెల్లడించినట్టుగా మిగతా నియోజకవర్గాల్లోని శాసనసభ్యులు సైతం ఆయా నియోజకవర్గాల్లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై దృష్టిసారించాలని విజ్ఞప్తిచేశారు.

#### ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు

ఖమ్మం జిల్లా ప్రెస్‌క్లబ్‌కు సొంత స్థలం ఉండాలన్న మంచి ఆశయంతో మన జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో ఇటీవల ఖమ్మం పట్టణంలోని ఎన్ఎస్‌పీ ఏరియాలో స్థలం కేటాయించడం అభినందించ దగిన విషయం కాగా, ఆ స్థలంలో ప్రెస్‌క్లబ్‌కు భవన నిర్మాణానికి గాను తమ వంతుగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లోనుండి ప్రజాప్రతినిధులు రూ.40లక్షలు కేటాయించడం అతిపెద్ద విజయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న వారు జర్నలిస్టులకు అండగా నిలవడంతో జర్నలిస్టుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.ప్రధానంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన వంతుగా రూ.10లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రూ.10లక్షలు, ఎంపీలు నామ నాగేశ్వరరావు రూ.10లక్షలు, వద్దిరాజు రవిచంద్ర రూ.10లక్షలు జర్నలిస్టుల హర్షధ్వానాల నడుమ ప్రకటించి జర్నలిస్టుల పట్ల తమకు ఉన్న మక్కువను చాటుకున్నారని అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన ఎస్ఆర్ గార్డెన్‌ను ఓ వివాహానికి ఇవ్వాల్సి ఉన్నా కూడా జర్నలిస్టులపై తనకున్న అభిమానంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభకు ఇవ్వడం పట్ల టీయూడబ్ల్యూజే ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖల బాధ్యులు తమ కృతజ్ఞతలు తెలిపారు. వివిధ కారణాలతో మహాసభకు హాజరుకాలేక పోయిన జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు, కలెక్టర్‌కు యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది. జర్నలిస్టులకు సహకరించిన ఎంపీ (రాజ్యసభ) బండి పార్థసారథిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

#### మహాసభకు హాజరైన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు

టీయూడబ్ల్యూజే ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖ 3వ మహాసభకు రాష్ట్ర నాయకత్వం పాల్గొని నూతన కమిటీలను స్వయంగా ప్రకటించి, అందరి మన్ననలూ అందుకున్నారని ఉమ్మడి ఖమ్మం జల్లా శాఖలు అభినందనలు తెలిపాయి. ప్రధానంగా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, సీఎం పౌరసంబంధాల అధికారి రమేష్ హజారే, యూనియన్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, మేకల కల్యాణ్ చక్రవర్తి, తదితరులకు యూనియన్ జిల్లా బాధ్యులు కృతజ్ఞతలు తెలపారు. వీరితో పాటు సుమారు 1200కు పైగా జర్నలిస్టులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి తరలివచ్చి, 3వ మహాసభను దిగ్విజయం చేసిన ప్రతీ ఒక్కరికీ యూనియన్ నాయకులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, వేముల రామకృష్ణ, శెట్టి రజనీకాంత్ తదితరులు తమ అభినందనలు తెలిపారు. రాబోవు కాలంలో జర్నలిస్టుల హక్కుల కోసం మరింత ఐక్యంగా కలిసి పనిచేద్దామని వారు పేర్కొన్నారు.







## నాన్న ఆశయంతో మెరుగైన వైద్య సేవలు

# అందించాలి

**ఎంఎంబీ మెడిప్షైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి పువ్వాడ**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మహెూన్నత ఉద్యమంలో ఆ నాడు ఉద్యమ కారునిగా మీ నాన్నగారు బుడాన్ బేగ్ పోషించిన పాత్ర అమోఘమనీ, ఆయన ఆశయం శిఖర మంత ఉన్నతమైందనీ, ఆయన తనయునిగా, వైద్యునిగా ఉమ్మడి జిల్లా ప్రజలకు మెరుగైన అందించి పవిత్రమైన నాన్న ఆశయం నిలబెట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. దివంగత టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుడాన్ బేగ్ తనయుడు డా.నియాజ్ ఫర్హత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన ఎంఎంబీ మెడిప్షైన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సోమవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ...

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఖమ్మం నగరంలోని బాబురావు పెట్రోల్ బంక్ దగ్గర గల డాక్టర్ ప్రమీల హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన ఎంఎంబి మెడిప్షైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి అజయ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మీ నాన్న గారు పోషించిన పాత్ర మరువలేనిదని ఆనాటి ఉద్యమ పటిమ బుడాన్ బేగ్ నాయకత్వ లక్షణాలను మంత్రి గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడు, తెరాసా మాజీఅధ్యక్షులు, దివంగత బుడాన్ బేగ్ తనయుడు డాక్టర్ నియాజ్ ఫర్హాత్ వైద్యుడిగా ఎదిగి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే తపనతో దవాఖాన నెలకొల్పడం సంతోష దాయకమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఏఎంసీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, తెరాస కార్పొరేటర్ షౌకత్ అలీ, సిపిఐ సీనియర్ నేతలు ముత్తుగూడెం మౌలానా, భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, సౌదీ ఎన్నారై, ఆటోమార్ట్ యాక్ససరీస్ షోరూమ్ అధినేత మహమ్మద్ అజీమ్, కూరపాటి రంగరాజు ముస్లీం మైనార్టీ నేతలు తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు

# నామ అభయం



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 19, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దృష్టిలో నీవు..నేను, కులం, మతం, వర్గం అనే తేడా లేదు..అందరూ సమానమే... ఎవరికి ఏ కష్టమొచ్చినా సాయమందించడమే ఆయనకు తెలును. పరిమళించిన మానవత్వంతో ఆపదలో ఉన్న వారికి అండగా నేనున్నాంటూ భరోసా ఇస్తున్నారు. సృష్టిలో మానవత్వాన్ని ఆకలింపు చేసుకుని, బాధితుల పట్ల దయ, కనికరం, ప్రేమతో పేదలను అక్కున చేర్చుకుంటూ ఆదుకుంటున్నారు ఎంపీ నామ..వెలకట్టలేని, మాటలకందని మానవత్వంతో నిస్వార్థంగా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంపీ నామ తాజాగా అనారోగ్యంతో అపదలో ఉన్న నలుగురు పేదలకు రూ.7 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులను ఇప్పించి, వారి ప్రాణాలు కాపాడారు. ముదిగొండ ఎంపిపి సామినేని హరిప్రసాద్, జెడ్పిటిసి పనుపులేటి దుర్గ, పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బందిపడుతున్న మండలంలోని అమ్మపేట గ్రామానికి చెందిన వల్లభి మంగతాయమ్మ పరిస్థితి గురించి ఎంపి నామకు వివరించారు. ఆమెను ఆదుకుని, ప్రాణాలు కాపాడాలని కోరగానే నామ సత్వరమే స్పందించి, ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి, లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. అలాగే ముదిగొండ మండల నేతల సిఫార్సుతో చిన్నారి బేబి ఎ.కీర్తనకు రూ. 2.50 లక్షలు, కామేపల్లి మండలం పెద్ద లక్షుతండాకు చెందిన ఎ.రాములుకు రూ.2.50 లక్షలు, ఖమ్మం నగరానికి చెందిన మరో బాధితునికి మరో లక్ష విలువైన ఎల్ఓసీ చెక్కులను ఎంపీ నామ మంజూరు చేయించారు. ఎల్వోసీ చెక్కులను సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయా మండలాల నేతలతో కలిసి, బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు నామకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పిటిసి పనుపులేటి దుర్గ. పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపిపి గురజాల హన్మంతరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, సంకుబాపన అనుదీప్, మోరే భాస్కర్ , వాకదాని కోటేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మునిగంటి భార్గవ్,అమ్మపేట గ్రామస్తులు వల్లభి అప్పారావు, అక్కినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల శ్రేయస్సే

# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





**పెనుబల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, తదితర బృహత్తర పథకాలతో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పెనుబల్లి మండలం బయన్నగూడెం నర్సరీలో రైతులకు పామాయిల్ మొక్కలను పంపిణీ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, టీఎస్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి రైతు రాజ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతికి విశిష్ట కృషి చేస్తున్నదని అన్నారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకే వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేపడుతున్నామని, రైతుల వ్యక్తిగత వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం విశిష్ట కృషి చేస్తుందని, ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎంతో లాభదాయకమని, 3సంవత్సరాలు నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడ గలిగితే 30 సంవత్సరాల వరకు మన కుటుంబాన్ని జీవన ఉపాధి కల్పిస్తూ ఆయిల్ ఫామ్ సాగు తోడ్పాటు ఇస్తుందని, కోతుల బెడద, జంతువుల నుండి ఎలాంటి నష్టం ఉండదని, ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ మొక్కలకు అందిస్తూ, డ్రిప్పు సబ్సిడీ సౌకర్యం కూడా కల్పిస్తుందని, రైతుకు భారం కాకుండా రవాణా ఖర్చులు కూడా ఆయిల్ఫెడ్ సంస్థనే భరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించి రైతుకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు.



## అభివృద్ధి 'నా మతం..'

# ప్రజా సేవ 'నా కులం'

### సీఎస్ఐ చర్చి సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పువ్వాడ







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అభివృద్ధి నా మతం, ప్రజా సేవ నా కులం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం చర్చ్ కాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చ్ అధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై ప్రసంగించారు. డోర్నకల్ అధ్యక్ష మండలి పీఠాధిపతి (బిషప్) పద్మారావు, తల్లి విజయ కుమారి, హైకోర్టు న్యాయవాది పల్లా రాజ శేఖర్, మేయర్ పునుకొల్లు నీరజ, వద్దిరాజు నిఖిల్, పాస్టర్స్ ఉన్నారు. ఏసుక్రీస్తు ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. చిన్న తనం నుండే ప్రభువు మార్గానికి ఆకర్షితుడ నైయ్యానని అన్నారు. అవే భావజాలంతో, క్రమశిక్షణతో నేటి వరకు జీవిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఒక్క సంవత్సరం కూడా తప్పకుండా ఈ చర్చ్ కి వచ్చి ఏసు క్రీస్తు దీవేనలు అందుకుని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపడం జరుగుతుంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాల వారికి ప్రాధాన్యమిస్తూ కానుకలను అందజే స్తుందని అన్నారు. గడచిన ఎనిమిది సంవత్సరాలుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పేద క్రైస్తవులకు దుస్తులను అందజేస్తు, అన్ని మతాలను ఆదరిస్తూ వారి అభిమానాన్ని పొందు తుందన్నారు. ప్రతి నియోజక వర్గంకు ప్రభుత్వం 2వేలు ఇస్తుంటే ఖమ్మంలో మాత్రం 5వేలు పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రతి పేదవాడు పండుగ రోజు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం కెసీఆర్ దుస్తులను పంపిణీ చేస్తున్నారని, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం డోర్నకల్ అధ్యక్ష మండలి పరిధిలోని చర్చ్ ల పాస్టర్స్ కు నిలువు దుస్తులు లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజ్ లీనా, ఏఎంసీ చైర్మన్ లక్ష్మి ప్రసన్న, ఖమ్మం గ్రూప్ సెక్రటరీ ఏర్పుల కిషోర్, పల్లా కిషోర్, సురేష్, సుధాకర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, కెరటం న్యూస్**

సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూధన్ వేడుకలను ప్రారంభించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గారు మతసామరస్యానికి కట్టుబడి ఉన్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రిస్టియన్ సోదరులకు భవనాన్ని నిర్మించారని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరము క్రిస్టియన్ సోదరులకు వస్త్రాలు మరియు ప్రేమ విందుని ఏర్పాటు చేస్తూ వారి ఆదరాభిమానాలు కేసీఆర్ గారు పొందుతున్నారని తెలిపారు. క్రిస్టమస్ ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు.

### భవ్యానందన్‌ను అభినందించిన

# ఎమ్మెల్సీ తాతా మధు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గోల్డ్ మెడల్ సాధించిన భవ్యానందన్‌ను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ అభినందించారు. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అండర్ 12 ఇయర్స్ 75 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించిన సత్తుపల్లిలోని వి.వి విద్యాలయం విద్యార్థి ఏర్పుల భవ్య నందన్ ను ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థిని ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, భవ్య నందన్ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో మరెంతో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు.

# చిన్నారి వైద్యానికి ఎల్వోసీ మంజూరు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దృష్టిలో నీవు..నేను, కులం, మతం, వర్గం అనే తేడా లేదు..అందరూ సమానమే... ఎవరికి ఏ కష్టమొచ్చినా సాయమందించడమే ఆయనకు తెలును. ఎంపీ నామ..వెలకట్టలేని, మాటలకందని మానవత్వంతో నిస్వార్ధంగా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంపీ నామ తాజాగా అనారోగ్యంతో అపదలో ఉన్న నలుగురు పేదలకు రూ.7 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులను ఇప్పించి, వారి ప్రాణాలు కాపాడారు. ముదిగొండ ఎంపిపి సామినేని హరిప్రసాద్, జెడ్పిటిసి పనుపులేటి దుర్గ, పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బందిపడుతున్న మండలంలోని అమ్మపేట గ్రామానికి చెందిన వల్లభి మంగతాయమ్మ పరిస్థితి గురించి ఎంపి నామకు వివరించారు. ఆమెను ఆదుకుని, ప్రాణాలు కాపాడాలని కోరగానే నామ సత్వరమే స్పందించి, ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి, లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. అలాగే ముదిగొండ మండల నేతల సిఫార్సుతో చిన్నారి బేబి ఎ.కీర్తనకు రూ. 2.50 లక్షలు, కామేపల్లి మండలం పెద్ద లక్ష్మతండాకు చెందిన ఎ.రాములుకు రూ.2.50 లక్షలు, ఖమ్మం నగరానికి చెందిన మరో బాధితునికి మరో లక్ష విలువైన ఎల్ఓసీ చెక్కులను ఎంపీ నామ మంజూరు చేయించారు. ఎల్వోసీ చెక్కులను సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయా మండలాల నేతలతో కలిసి, బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు నామకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పిటిసి పనుపులేటి దుర్గ. పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపిపి గురజాల హన్మంతరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, సంకుబాపన రణదీప్, వాకదాని కోటేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మునిగంటి భార్గవ్,అమ్మపేట గ్రామస్తులు వల్లభి అప్పారావు, అక్కినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం మొత్తం బంద్..

## మూడు పంచాయతీలుగా విభజింటాన్ని వ్యతిరేకిస్తూ బంద్ పాటించిన సీపీఎం

**భద్రాచలం కెరటం న్యూస్**

జీవో నెంబర్ 45 ద్వారా భద్రాచలం గ్రామపంచాయతీ మూడు పంచాయతీలుగా విభజిస్తూ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భద్రాచలంలో సంపూర్ణ బంధు పాటించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డిలు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం అనేక విధాలుగా ఇప్పటికే చాలా నష్టపోయిందని అది చాలదన్నట్లు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా మూడు గ్రామపంచాయతీలుగా విభజించి మరింత కు గ్రామంగా మార్చారని ఇది సరియైన విధానం కాదని ఒకప్పుడు భద్రాచలం పార్లమెంటు నియోజకవర్గం భారతదేశంలోనే రెండవ అతిపెద్ద నియోజకవర్గంగా ఉండేదని దానిని మార్చి మహబూబాబాద్ నియోజకవర్గంగా చేశారని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే పెద్ద నియోజకవర్గంగా ఉండేదని అటువంటి భద్రాచల కేంద్రాన్ని 2014లో తెలంగాణ విభజన పేరుతో నాలుగు మండలాలని మరియు పట్టణంలోని కొంత భాగాన్ని ఏపీలో కలిపారని మరల జిల్లాల విభజనలో భాగంగా నియోజకవర్గంలోని రెండు మండలాలను ములుగు జిల్లాలో కలిపారని ఆ విధంగా నష్టపోయినటువంటి నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలాన్ని మూడు గ్రామపంచాయతీలుగా విభజించి భద్రాచలం కున్నటువంటి ప్రాముఖ్యతను చారిత్రాత్మకమైనటువంటి ప్రాంతంగా ఉన్న దానిని ఒక కుగ్రామంగా మార్చటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని ఈ విధానాలు సరైనవి కాదని ఇ ప్పటికైనా పునరాలోచన చేసి 45 జీవోను రద్దు చేయాలని మేజర్ పంచాయతీగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించి ప్రజా పరిపాలన కొనసాగించాలని కోరుతూ జరిగిన బంధు జయప్రదం అయినదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి జీవోలను రద్దుచేసి భద్రాచలాన్ని కాపాడాలని కోరినారు ఉన్న భద్రాచలానికే డంపింగ్ యార్డ్ లేక ఇబ్బందులు పడుతూ ఉంటే మూడు గ్రామ పంచాయతీలకు ఏ విధంగా డంపింగ్ యార్డు సమకూరుస్తారని అభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి కేటాయిస్తారని సరిహద్దుల పేరుతో పట్టణ ప్రజలను గందరగోళానికి గురి చేయొద్దని కోరినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, సున్నం గంగ ,పి సంతోష్, ఎన్ లీలావతి ,యు జ్యోతి, జి జ్యోతి ,సిహెచ్ మాధవరావు ,జి లక్ష్మణ్, ఎన్ నాగరాజు కుంజ శ్రీను, చేగొండి శ్రీను, ధర్మ, శ్రీను, రాధా, ధనమ్మ ,లక్ష్మి,మడెం లక్ష్మి, డి రామకృష్ణ, సతీష్,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




### జిఓ నెం. 45 అమలు చేస్తూ వెంటనే

# భద్రాచలం, సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలి



భద్రాచలం కెరటం న్యూస్

ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వాగబోయిన చంద్రయ్య దొర నేతృత్వంలో జిఓ.నెం. 45 అమలు చేస్తూ వెంటనే భద్రాచలం, సారపాక గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలి భద్రాద్రి జిల్లాలో ఉన్న ప్రైవేటు -ప్రభుత్వ రంగ కంపెనీల్లో సమతా జడ్జిమెంట్ పటిష్టంగా అమలు చేయాలిసారపాక ఐ.టిసి కంపెనీలో స్థానిక ఆదివాసీలకే ఉపాధి, ఉద్యోగ, కాంట్రాక్టు అవకాశాలన్నీ స్థానిక ఆదివాసీలకే కేటాయించాలి అని డిమాండ్ చేస్తూ భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నుంచి, ఐ.టి.డి.ఎ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఏవో భీమ్ రావు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సమన్వయకర్త మడివి నెహ్రూ మాట్లాడుతూ.. ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొల్పిన ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు కంపెనీలలో కూడా గౌరవ సుప్రీంకోర్టు సమతా జడ్జిమెంట్ అమలు నిర్లక్ష్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కంపెనీలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల అన్నీ కూడా గిరిజనేతరుల పాలుకావడం కారణంగా ఇబ్బడి ముంబడిగా గిరిజనేతర్ల వలసలు ఏజెన్సీ ప్రాంతంలో విపరీతంగా పెరుగుతున్నాయని, స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఐటీడీఏలు ప్రభుత్వాలు కంపెనీలలో సమతా జడ్జిమెంట్ పటిష్ఠంగా అమలు చేయడం కోసం అమలు చేయాలని ఆదివాసీలకు ఉపాధి ఉద్యోగ కాంట్రాక్ట్ అవకాశాలు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు రాకపోయిన చంద్రయ్య దొర మాట్లాడుతూ.. జీవో నెంబర్ 45 వెంటనే అమలు చేస్తూ భద్రాచలం, సారపాక నూతన గ్రామ పంచాయతీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి, ఉమ్మల దుర్గారెడ్డి, చింతూరు డివిజన్ అధ్యక్షులు కుంజా అనిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి సున్నం ప్రశాంత్, దుమ్ముగూడెం నాయకులు కొండ్రు నరసింహారావు, కుంజా మల్లేష్, గొగ్గెల రాజేష్, పూసం సౌజన్య, కుంజా లక్ష్మి, కారం నాగరాణి, పాయం సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# పలు కుటుంబాల ను పరామర్శించిన

## జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**

మండలం మామునూరు, కంద్రిక, జమలాపురం, ఇనగాలి గ్రామాలలో జరుగుతున్న పలు శుభకార్యాలకు, పలు కుటుంబాలను మండల మరియు స్థానిక ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ మొదటిగా మామునూరు గ్రామంలో మల్లారపు బాలాజీ ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించారు, అనంతరం ఇస్మాయిల్ తండ్రి స్వల్ప అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు. అనంతరం రాగవరపు సాంబయ్య అన్న ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు, అనంతరం మల్లారపు శ్రీనివాసరావు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బంజర సర్పంచ్ రంగా స్వామి, ఇతర అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమానికి హాజరైనారు.



# భవ్యానందన్ ను అభినందించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, కెరటం న్యూస్**

మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అండర్ 12 ఇయర్స్ 75 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించిన సత్తుపల్లిలోని వి.వి విద్యాలయం విద్యార్థి ఏర్పుల భవ్య నందన్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శాలువాతో సత్కరించి అభినందించారు. పాఠశాల యాజమాన్యానికి, భవ్య నందన్ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో మరెంతో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన లింగాల కమల్ రాజు

**మధిర, కెరటం న్యూస్**



మధిర మండలంలో సోమవారం నాడు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు విస్తృతంగా పర్యటించారు అందులో భాగంగా ముందుగా నిదానపురం గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు వెంపటి మరియమ్మ, నాగేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు అక్కడ నుండి ఇల్లూరు గ్రామానికి చేరుకొని ఇటీవల మృతి చెందిన దుగ్గినేని రామనాథం గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం దెందుకూరు గ్రామానికి చేరుకొని గ్రామంలో జరుగుతున్న పగిడిపల్లి పుల్లయ్య, విజయకుమారి కుమారుడు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అలానే అదే గ్రామంలో శుక్రవారపు పేట లో దీరావత్ వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం ఇటీవల జరగగా వారి నూతన దంపతులను ఆశీర్వదించారు.అక్కడ నుండి జాలిముడి గ్రామానికి వెళ్లి పాకాలపటి అనిల్ కుమార్ చిన్న కుమారుడు విజయ్ వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అపర కర్మ

# భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని పంచాక్షరి కాలనీ, వెలుగుమట్లలో రూ. 75 లక్షల అంచనాలతో నిర్మించనున్న తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అపర కర్మ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కెవి. రమణా చారితో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బ్రాహ్మణులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు జరిగేలా ఈ భవనాన్ని బ్రాహ్మణ సదనంగా నామకరణం చేయాలని అన్నారు. నిర్మాణ స్థలం చాలా విలువైనదని, నూతన కలెక్టరేట్ కు దగ్గరలో వున్నదని, స్థల దాత మాదిరాజు సీతారామరావు కు మంత్రి అభినందించారు. తెలంగాణా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొట్టమొదటి పరిషత్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అని, ప్రతి సంవత్సరం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు రూ. 100 కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అర్చకులకు ట్రెజరీ ద్వారా వేతనం ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం కూడా తెలంగాణ అని మంత్రి తెలిపారు. వివేకానంద విదేశీ విద్యా పథకం క్రింద బ్రాహ్మణ పిల్లలకు విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి రూ. 20 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికి ఈ పథకం క్రింద 637 మంది విద్యార్థులకు రూ. 64 కోట్లు కేటాయించామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపార వేత్తలకు ప్రోత్సాహం క్రింద ఇప్పటి వరకు 3647 మందికి రూ. 103 కోట్లు రూ. 5 లక్షల సబ్సిడీతో అందించామన్నారు. యాదాద్రిని ఒక అద్భుత దేవాలయంగా తీర్చిదిద్దారని, జీర్ణ దశలో ఉన్న ఖమ్మంలోని లక్ష్మీ నరసింహస్వామి స్తంభాద్రి దేవాలయాన్ని అభివృద్ధి పర్చాలన్నారు. పేదవారు ఏ కులంలో ఉన్న పేదవారేనని, అందుకే ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం అగ్ర కులాలవారికి వర్తింపజేసిందన్నారు. సంక్షేమం, చదువులో కులం లేదని, అభివృద్ధికి ప్రాంతం లేదని, అన్నిటినీ సమాన దృష్టిలో చూస్తుందని ఆయన తెలిపారు. కాళేశ్వరం లాంటి బృహత్తర ప్రాజెక్టును 3 సంవత్సరాల్లో పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. హైదరాబాద్ లో 6 ఎకరాల స్థలంలో ఇంద్ర భవనంలా బాహ్మణ సదనం నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డా. కె.వి. రమణా చారి మాట్లాడుతూ, బ్రాహ్మణ పేదవారి సంక్షేమానికి చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్, సూర్యాపేట లలో నిర్మించిన బ్రాహ్మణ సదనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో నిర్మించనున్న భవన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్రాహ్మణులు శాఖల జోలికి వెళ్లకుండా ఐక్యమత్యంగా ఉండి, పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, సీఎం సీపీఆర్వో, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ వనం జ్వాలా నర్సింహారావు, ఆర్ ను బి ఇఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు తెలంగాణ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి




**భద్రాచలం కెరటం న్యూస్**

సిఐటియు తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు డిసెంబర్ 21 నుండి 23 వరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు నాలుగో మహాసభలు జయప్రద కాంక్షిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు జండా ఆవిష్కరణలు నిర్వహించారు జిసిసి కార్యాలయం వద్ద సిఐటియు అనుబంధ హమాలీ యూనియన్ ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని సిఐటి యు జెండాను ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర మహాసభలో చర్చిస్తామని తెలిపారు అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన మహాసభలో చర్చిస్తామని పేర్కొన్నారు బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికులను ఆధునిక బానిసలుగా మారుస్తున్నదని విమర్శించారు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు ధరలు పెంచి కార్మికుల పైన సామాన్య ప్రజానీకం పైన ఆర్థిక భారాలు వేస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల వేతనాలను పెంచడం లేదని విమర్శించారు కనీస వేతనాలు అందక కార్మికుల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని పేర్కొన్నారు కార్మికుల వేతనాలు పెంచకుండా కొనుగోలు శక్తి పెంచకుండా దేశం ఆర్థిక ప్రగతి సాధించాలని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటం పెట్టుబడిదారులకు లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేయడం ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను తిరోగమన బాట నడిపిస్తుందని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాలు జీవోలను సవరించకపోవడం వలన గడిచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో వేలకోట్ల కార్మికులు వేతనాల రూపంలో నష్టపోయారని పేర్కొన్నారు కార్మికుల శ్రమను పారిశ్రామికవేత్తలకు టిఆర్ఎస్ ప్రభుత్వం దోచిపెడుతుందని విమర్శించారు రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించాల్సిన పోరాటాలపై సిఐటి యు రాష్ట్ర మహాసభ ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. అదేవిధంగా మహాసభల ప్రారంభ సూచికంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బందారు.రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు నాగరాజు కాపుల.రవి, సుబ్రహ్మణ్యం బండ రామకృష్ణ ఆదినారయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి చిన్నారి కి బుల్లితెర బెస్ట్ చైల్డ్ అవార్డు



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం పట్టణానికి చెందిన గొర్ల వెంకటేశ్వర్లు మనవరాలు సాయి ప్రసన్న కూతురు అయినటువంటి అడిగొప్పుల సీతకి జీ తెలుగు వారు డైలీ సీరియల్ కళ్యాణ వైభోగం సీరియల్ లో తన యొక్క ప్రతిభను గుర్తించి హైదరాబాద్ కి చెందిన వి,బి. ఎంటర్టైన్మెంట్స్ వారు చిన్నారికి బెస్ట్ చైల్డ్ అవార్డు ప్రధానం చేసినారు, ఈ యొక్క కార్యక్రమానికి ఎంతోమంది సినీ తారలు బుల్లితెర నటీనటులు ఎందరో పాల్గొన్నారు, ఈ అవార్డు వచ్చినందుకు గాను చిన్నారి మాట్లాడుతూ నేను సీరియల్స్ లో నటించడానికి నన్ను ఎంతగానో ప్రోత్సహించిన మా తాత గొర్ల వెంకటేశ్వర్లు, మరియు మా అమ్మ సాయి ప్రసన్న, వారి యొక్క ప్రోత్సాహంతోనే ఈరోజు నేను ఈ అవార్డు తీసుకున్నాను ముందు ముందు మరెన్నో సీరియల్స్ లో నటించి అవార్డులు తో పాటు రివార్డులు కూడా గెలుచుకుంటానని చెప్పింది.